

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



శనివారం 9 ఆగస్టు 2025 పేజీలు : 10

# రాష్ట్రంలో పెట్టుబడుల వర్షం

'యంగ్ ఇండియా పాలసీ'తో యువతకు బంగారు భవిష్యత్తు.

రుద్రారంలో 562 కోట్లతో తోషిబా రెండు యూనిట్లు ప్రారంభం

మరో యూనిట్‌కు శంకుస్థాపన

పెట్టుబడులకు ఆధునిక ప్రపంచం హైదరాబాద్

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

-కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సంకల్పం కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి

# ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించొద్దు



ఎరువులు కుత్రిమ కొరత సృష్టించద్దని డిమాండ్కు అనుగుణంగా నిలువలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ . రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆగ్రో రైతు సేవా కేంద్రం ను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు డిమాండ్కు అనుగుణంగా ఉన్న నిలువలను పరిశీలించారు, స్టాక్ వివరాలను, ఆన్లైన్ తదితర వివరాలను డీలర్లు అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుత సీజన్కు అనుగు ణంగా జిల్లాలో తగినన్ని ఎరువులు విత్తనాలు ఉన్నాయని కొంతమంది కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు



# రక్షణ ఇచ్చే.. రాఖీ

## నేడు రాఖీ బంధాన్ పండుగ

## అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక


అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్. రాఖీ పౌర్ణమిగా పిలుచుకునే ఈ పండుగ రోజు అన్నదమ్ముల చేతికి అక్కాచెల్లెళ్లు రాఖీలను కట్టడం ద్వారా తమ ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటారు. దూదిపోగుతో ముడిపడిన దారం తాడే కాదు. బంగారం బ్రాస్ లైట్లు సైతం ప్రస్తుతం రక్షాబంధనగా నిలుస్తున్నాయి. పండుగలకు ప్రత్యేక శ్రావణమాసం. ఈ మాసంలో కురిసే చిరుజల్లులు పచ్చని పంట పొలాలలో ప్రకృతి కలకలలాడుతూ ఉంటుంది. దీనికి తోడు శ్రావణమాసం విశిష్టమైన మాసం కావడంతో ఈ మాసంలో వచ్చే పండుగలతో ప్రతి ఇంటా పండుగ సంబరాలు మిన్న అంటుతాయి.





# ఘనంగా జహీరాబాద్ ఎం.పీ సురేష్ కుమార్ షెట్కార్ జన్మదిన వేడుకలు

**కల్హే ర్.నారాయణఖేడ్ ఆగస్టు 8. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ కూడలిలో నారాయణఖేడ్ నియోజికవర్గంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ జన్మదినాన్ని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ కూడలి వద్ద టపాసులతో, కేక్ కట్ చేస్తూ ఘనంగా జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మనూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ... నిత్యం ప్రజా సేవ చేస్తూ ప్రజా హృదయంలో చెరుగని స్థానం సంపాదించుకొని ప్రజా ఆశీస్సులతో అంచలంచెలుగా ఎదుగుతూ నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా, ప్రస్తుతం జహీరాబాద్ ఎంపీగా సురేష్ కుమార్ శెట్కార్ ఉన్నారు. పార్టీలకతీతంగా , ఎన్నికల్లో ఓటు వేయని వారికి కూడా , కల్మషం లేకుండా ప్రజలందరికీ సమానత్వంతో, వర్గ లింగ బేధం లేకుండా మనస్ఫూర్తిగా చిరునవ్వు నవ్వుతూ ప్రేమ పూర్వకంగా ప్రజల సమస్యలు తన సమస్యగా ఫీలవుతూ ప్రజా సమస్యలు పరిష్కారమే ఎజెండగా ముందుండడంతో రాజకీయ ప్రజ్ఞాశాలిగా, రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఇతర పార్టీ నుండి వచ్చిన నాయకులకు కూడా దూషించనటువంటి మహా గొప్ప చరిత్ర ఆయనదని, అందుకోసమే ఇప్పటికి కూడా ఆయన అంటే ఇష్టపడని వారు ఉండరని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. ఈ




కార్యక్రమం లో శివకాంత్ పటేల్ నారాయణఖేడ్ నియోజికవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, , మనోజ్ పటేల్, దత్తు రెడ్డి, సాయి చరణ్, నొమన్, భూపాల్, సాయిలు ఎస్సీ సెల్ నారాయణాఖేడ్ నియోజికవర్గం అధ్యక్షులు, మాణిక్ రావు పటేల్, నాగల్గిద్ద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూప్ సింగ్,మాజీ జడ్పీటీసీ పురంజాన్, శంకర్,మాజీ ఎంపీటీసీలు శాంతు స్వామి,మాజీ సర్పంచ్ సిద్దప్ప, కొండల్ రెడ్డి, సజయ్ రామ్, సంగు, బుసి రెడ్డి, సోపాన్ రావు, శ్రీశైలం, విట్టల్ తదితరులు పాల్గొన్నారు. కల్హే ర్ మండలానికి చెందిన బురుగుల పోచయ్య. గైని దేవిదాస్ పిట్ల శంకర్. మాసంపల్లి గోపాల్. సంజీవరెడ్డి మహాదేవపల్లి పోచయ్య. అభిమానులు మధ్య జన్మదిన శుభాకాంక్షలు

## కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత బంధన్ - స్వచ్ఛ రాఖీ

**కోరుట్ల:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో కల్లూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, మెప్మా సిబ్బంది తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతాలలో ఉన్న దుకాణాలకు వెళ్లి దుకాణదారులకు రాఖీలు కట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని వారికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధిస్తామని వారిచే వాగ్దానాలు చేపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్, మేనేజర్ శ్రీనివాస్,డి. ఈ సురేష్, అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్ లకు స్వచ్ఛ రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ పరిధిలో పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలన్నారు. ప్రతి ఒక్క దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో అట్టి దుకాణం పై జరిమానాలు

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**పోలీసుల అదుపులో 12 మంది 17209/- రూపాయలు స్వాదీనం**



**హవెలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి ) జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస** రావు ఆదేశాల మేరకు హవెళి ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుచ్చన్ పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 17209 /రూపాయలు, 11 మొబైల్ ఫోన్స్, సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని హవెళిఘనపూర్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది.

నిందితుల వివరాలు

1) తిండారి కృష్ణ బాలరాజ్
2) కుకట్ల బగన్న వెంకయ్య
3)చెడలా శేఖర్ మల్లయ్య
4) కండారి కిషన్ వీరయ్య
5) కాటికే కిరణ్ సుభాష్
6) కసాపురం వెంకటి మల్లయ్య
7) మామిండ్ల మధుసూదన్ నారాయణ
8) నక్క మల్కయ్య బాలయ్య
9) హొటల్ వెంకటి రాములు
10) పోగుల దుర్గయ్య సంగయ్య
11) లింగంపల్లి సిద్ది రెడ్డి కిష్టా రెడ్డి
12)వాడిపల్లి నరేందర్ లక్ష్మి నారాయణ

# భవిష్యత్తులో రాష్ట్రంలో దేశంలో కెసిఆర్ కీలకపాత్ర పోషిస్తారు

**వనపర్తి :** అచ్చంపేట నియోజవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.సి.ఆర్ 25ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో అవమానాలు,ఓడిదుడుకులు,రాజకీయ సంక్షోభాలు తట్టుకొని తెలంగాణ ప్రయోజనాలు కాపాడుతూ పార్టీని ఆకాశమంత ఎత్తులో నిలిపారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఓడిదుడుకులు ఉంటాయని అంతమాత్రానికి భయపడిపోయి పార్టీని వీడితే వారూ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్లే అని స్పష్టం చేశారు. పార్టీని కాపాడేది కార్యకర్తలు మాత్రమే నాయకులు కాదని కార్యకర్తల బలమే పార్టీకి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. అచ్చంపేట నాయకులు,కార్యకర్తలు స్ఫూర్తిని చాటినారని స్వచ్ఛందంగా సమావేశం పెట్టుకొని ఎవ్వరు వెళ్ళినా మాకు కె.సి.ఆర్ నాయకత్వమే శిరోధార్యం అని చెప్పి నిలబడ్డారాని ప్రశంసించారు. త్వరలో మరిన్ని సమావేశాలు,శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి ఒక్కో మండలం ఒకరం ఇంచార్జ్ తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని రైతు భరోసా, రైతు రుణ మాఫీ,రైతుకూలీలకు రైతు భరోసా,అత్తకూడలకు 2500, పింఛన్లు 4000అంటే నమ్మి ఆశపడ్డారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొత్తవి ఇచ్చేవి దేవుడు ఎరుగు ఉన్న సంక్షేమ పథకాలు తొలగించారని,600రోజులలో రైతులు 600మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. కృష్ణా, గోదావరి నది జలాలు సముద్రములో



వృథాగా పోతుంటే నిలువరించలేని రేవంత్ సర్కార్ సన్నాసి సర్కార్ అని ఘాటుగా విమర్శించారు. యూరియా కొరత,కరెంట్ కోత,కొనుగోలు కోతలతో రేవంత్ కోతల పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క నాయకుడు పోతే వందలాది నాయకులను తయారు చేసే సత్తా కె.సి.ఆర్ కి ఉందని,నాయకులు కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా పని చేయాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశములో మాజీ ఎమ్మెల్యే మర్రి. జనార్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా సెంట్రల్ బ్యాంక్ వ్యవస్థాపకులు సోరాబ్జీ పోచ్కన్వాలా 144వ జన్మదిన వేడుకలు

**రాయపోల్ .ఆగస్టు 08 ప్రజా జ్యోతి** సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ వ్యవస్థాపకులు సోరాబ్జీ పోచ్కన్వాల 144 వ జన్మదిన వేడుకలను రాయపోల్ మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఖాతాదారుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. బ్యాంకు ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సృంజేయ్ పాల్. మాట్లాడుతూ.. దేశంలో మొదటిసారిగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మొదటి స్వదేశీ బ్యాంకు 1911 లో స్థాపించడం జరిగిందన్నారు. 114 సంవత్సరాల క్రితం బ్యాంక్ ఏర్పాటు కావడంతో ఖాతాదారులకు ఎంతో ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ వ్యవస్థకులు సోరాబ్జీ పోచకన్వాలకే దక్కిందన్నారు. గ్రామీణ స్థాయిలో ఏర్పాటుచేసిన సెంట్రల్ బ్యాంక్ సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే సెంట్రల్



బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయ బ్యాంకు గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. ప్రతి ఖాతాదారునికి సేవలు అందించడమే బ్యాంకు లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాకేష్. క్యాషియర్ శ్రీకాంత్. బ్యాంకు సిబ్బంది రమేష్. బ్యాంకు ఖాతాదారులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు బాట లక్ష్మీనరసింహ ఆలయం ముస్తాబు

- ఈ నెల 18న స్వామివారి కళ్యాణోత్సవం
- నాలుగు వారాల పాటు జాతర ఉత్సవాలు
- అధిక సంఖ్యలో భక్తుల హాజరు
- అక్కడే వన భోజనాల సందడి

**మర్కూక్ ఆగస్టు 08(ప్రజాజ్యోతి )**పచ్చని చెట్లు..పక్షుల కిలకిల రాగాలు..పల్లెటూరి మధ్యలో వెలిసిన శ్రీ బాట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబు అయింది. ఈ నెల 9న శనివారం జాతర ఉత్సవాలు ప్రారంభమై 23తో ముగుస్తాయి. ఆలయానికి రంగులు వేసి విద్యుత్ దీప అలంకరణ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సదుపాయాలు కల్పించారు. ఉత్సవాల ఏర్పాట్లకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అర్చకులు మధుపంతులు తెలిపారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో శ్రీ బాట లక్ష్మీనరసింహస్వామి వారు భక్తుల యొక్క కోరికలు తీరుస్తూ కొంగుబంగారమై వెలిసి ఉన్నారు. సుమారు 500 సంవత్సరంల పూర్వం నుండి ఈ ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారితోపాటు గరుడాళ్వారు, ఆంజనేయస్వామి, శివలింగం, కాలభైరవుడు మొదలగు దేవత మూర్తులకు పూజాదికములు జరుగుతున్నాయి. ఆలయానికి చరిత్ర ఎంతో ఉంది. స్వామివారి ఈ ప్రాంతం నుండి గరుడ వాహనంపై వెళ్లుతున్న క్రమంలో గణేష్ పల్లి ప్రాంతంలో అడుగుపెట్టారని, ఉన్నాయి. కార్యక్రమాలు ఇలా...శనివారం 16న ఉదయం 6 గంటల నుండి సుప్రభాత సేవ, స్వామివారికి పంచామృత అభిషేకం, ఆరాధన ఉదయం 9 గంటల నుండి మంట పారాధన, అగ్ని ప్రతిష్టాపన హెూమం, అవాహిత దేవత హెూమాలు, మూలమంత్ర హవనములు, మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి రాజ భోగము, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ,




భజనకార్యక్రమాలు, ఆదివారం 6 గంటల నుండి సుప్రభాత సేవ స్వామివారికి పంచామృత అభిషేకం, ఆరాధన 9 గంటలకు మంట ఆపారాధన, అగ్ని ప్రతిష్ట, హెూమం ఆవాహిత దేవతా హెూమాలు, మూలమంత్ర హవనములు, మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి రాజభోగం హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 6:00 నుండి ద్రావిడవేద పారాయణం, శివుడికి మహాన్యాస పూర్వక ఏకాదర రుద్రాభిషేకం విష్ణు సహస్ర నామ పారాయణం హెూమం తదిత సేవా భజన కార్యక్రమాలు ఉంటాయి. సోమవారం 18న ఉదయం 6 గంటల నుండి సుప్రభాత సేవ, తీర్వాదన, బాల భోగం, ఆవాహిత దేవతార్చన హవనములు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య సహస్రనామ స్తోమత మూల మంత్రహవనము, ఉదయం 10 గంటలకు మహాబలి, పూర్ణాహుతి 11 గంటలకు శ్రీ బాట లక్ష్మీనరసింహస్వామి వారి శాంతి కళ్యాణం తదుపరి తీర్థ ప్రసాద వితరణ, మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధన, సాయంత్రం 6 గంటలకు రథోత్సవం ఊరేగింపు, గుడి చుట్టూ ధ్వజ అవరోహణం ఏకాంత సేవ తీర్థప్రసాద వితరణ భజన కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయి.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందన

మొక్కలు నాటారు

**జగదేవపూర్: ఆగష్టు 08(ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని రాంనగర్ గ్రామంలో వన మహోత్సవం భాగంగా కొన్ని మొక్కలను నాటి మిగతా మొక్కలను వదిలేయడం జరిగింది. వదిలేసిన మొక్కలు ఎండ ముఖం పట్టడంతో మొక్కల పరిస్థితిపై శు క్రవారం ప్రజా జ్యోతి పత్రికలో లక్ష్యం నిర్లక్ష్యం అనే కథనం




ప్రచురితమైంది. కథనానికి ఈజీఎస్ ఏపిఎం శైలజ స్పందించారు. వెంటనే గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కు ఫోన్ చేసి మొక్కల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆ మొక్కలను నాటాలని ఆదేశించారు. వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ పార్వతి అక్కడికి చేరుకొని ఈజీఎస్ కూలీలతో గుంతలను తీయించి మొక్కలను నాటారు.

## అక్క కోసం 10అడుగుల రాఖీ చిత్రించి అంకితం

ఇచ్చిన తమ్ముడు రామకోటి రామరాజు

రాఖీ కట్టిన చేతితోనే ఎన్నో అద్భుతాలు సృష్టించానన్నారు

**గజ్వేల్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి** అన్న చెల్లెలు, అక్క తమ్ముడు జరుపుకునే మహాత్తరమైన పండుగ రాఖీ పండుగ. తొడబుట్టిన తోడు ఎన్ని ఆమెడలు పోయినా దొరకదు. అలాంటి రాఖీ పౌర్ణమి సందర్భంగా తన అక్క జ్ఞాపకాలతో రాఖీ కట్టిన తన అక్కకోసం భారీ రాఖీ చిత్రాన్ని అవాలను ఉపయోగించి 2రోజులు శ్రమించి 10 అడుగుల భారీ అద్భుత రాఖీ చిత్రాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన అక్క



సంధ్యరానికి అంకితం ఇచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా అక్క జ్ఞాపకాలు నాలో పదిలంగా దాచుకొని నాలో ఉన్న కళకు పదును పెట్టి మా అక్క రాఖీ కట్టిన చేతితో ఈ అద్భుత రాఖీ చిత్రాన్ని రూపొందించి మా అక్కకు అంకితం ఇచ్చానని తెలిపారు. తను లేకపోనా తన జ్ఞాపకాలు మనసులో పదిలంగా దాచుకున్నన్నారు. రాఖీ కట్టిన చేతితోనే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అద్భుతాలు సృష్టించనన్నారు. కళా రంగంలోను, ఆధ్యాత్మిక రంగంలోను, సామాజిక రంగంలో రానించనన్నారు. అమ్మ తర్వాత మరో అమ్మ అక్క ప్రతి రూపమే. గత సారీ 15 వేల నానాలతో ఒకసారి, కుందేన్స్ తో ఒకసారి, చిన్న పది పైసలతో ఒకసారి చిత్రించానన్నారు.

## వరలక్ష్మీ వ్రత మహోత్సవం



**సిద్దిపేట( ప్రజా జ్యోతి )** వరలక్ష్మీ వ్రత మహోత్సవం పురస్కరించుకొని ఆడపడుచులు ఎక్కువ అమ్మవారిని సమర్థించుకుంటూ సౌభాగ్యాన్ని కలగజేసుకొని అమ్మవారిని ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు కలియుగంలో అమ్మవారిని ఇష్టంగా కొలిచే గౌరీ మాతను అందరూ ఆరోగ్యంగా అందరి ప్రసాదించాలని విన్నవించుకున్నారు ఈ సామాజిక,శ్రావణ శు క్రవారం నాడు పూజలు వ్రతాలు మహిళలు కార్యక్రమం పాల్గొన్న మహిళలు అమ్మవారికి రాగి రూప స్వామి వారికి గోధుమ రవ్వ ప్రసాదం పూజ సామాగ్రి అందజేసి ప్రత్యేక ప్రసాదం అందించారు

# బిసి గర్జనను విజయవంతం చేయాలి

– మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నేత ఎల్లయ్య



**జగదేవపూర్: ఆగష్టు 08(ప్రజాజ్యోతి)** ఈనెల 14న కరీంనగర్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జనను విజయవంతం చేయాలని తిగుల్ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమద్రి ఎల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీలకు సమాన వాట కల్పించాలని డిమాండ్ తో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కరీంనగర్‌లో బీసీ గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బిజెపి బీసీల పేరుతో డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్ బీసీల పక్షపాతం అని బీసీ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసేది బిఆర్ఎస్ ఒకటేనని అన్నారు. మండలంలోని బిఆర్ఎస్ బీసీ నేతలు అధిక సంఖ్యలో బీసీ గర్జనకు తరలిరావాలని కోరారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బీసీ గర్జనకు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

# రక్షణ ఇచ్చే..రాఖీ

– అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక
– నేడు రాఖీ బంధన్ పండుగ




**జగదేవపూర్: ఆగష్టు 08(ప్రజాజ్యోతి)** అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్. రాఖీ పౌర్ణమిగా పిలుచుకునే ఈ పండుగ రోజు అన్నదమ్ముల చేతికి అక్కాచెల్లెళ్లు రాఖీలను కట్టడం ద్వారా తమ ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటారు. దూదిపోగుతో ముడిపడిన దారం తాడే కాదు. బంగారం బ్రాస్ లైట్లు సైతం ప్రస్తుతం రక్షాబంధనగా నిలుస్తున్నాయి. పండుగలకు ప్రత్యేక శ్రావణమాసం. ఈ మాసంలో కురిసే చిరుజల్లులు పచ్చని పంట పొలాలలో ప్రకృతి కలకలలాడుతూ ఉంటుంది. దీనికి తోడు శ్రావణమాసం విశిష్టమైన మాసం కావడంతో ఈ మాసంలో వచ్చే పండుగలతో ప్రతి ఇంటా పండుగ సంబరాలు మిన్న అంటుతాయి. శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమికి ఘనమైన చరిత్ర ఉంది. చారిత్రక ఘట్టాలతో పాటు పురాతన కథనాలు....పురాణాలకు సంబంధించిన భవిష్ ఓత్తర పురాణం ప్రకారం దేవతల రాజైన ఇంద్రుడు రాక్షసుల దాడులకు బెదిరి సైనంతో అమరావతిలో దాక్కున్నాడు. దీంతో అతని భార్య శచీదేవి, శ్రావణ పౌర్ణమి లక్ష్మీనారాయణ వ్రతం చేసి శివపార్వతుల సూచన ప్రకారం ఇంద్రుడు చేతికి సాంప్రదాయపదంగా రక్షా కంకణం కట్టింది. దీంతో ఇంద్రుడు రాక్షసులతో యుద్ధం చేసి విజయం సాధించి త్రిలోకాధిపతి అవుతాడు. మహాభారతంలో సైతం రక్షాబంధనానికి సంబంధించిన కథ ఉంది. శిశుపాలుని చంపిన శ్రీకృష్ణుడి చేతికి గాయం కావడంతో శ్రీకృష్ణుని చేతి నుంచి వచ్చే రక్తాన్ని చూసి ద్రౌపది వెంటనే తన చీర కొంగును చించి గాయానికి కట్టుబడుతుంది. దీంతో శ్రీకృష్ణుడు వరుసకు చెల్లెలైన ద్రౌపదికి వరానిస్తాడు. ఇలా రక్షాబంధన్ గురించి చాలా పురాతన కథలు చాలా ఉన్నాయి. భవానీ ఖడ్గానికి రక్ష కట్టిన శివాజీ.. ఇందు సామ్రాజ్యాన్ని విస్తరింప చేయడానికి మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ భవాని ఖడ్గానికి రక్షకట్టి అనేక విజయాలు సాధించాడని చరిత్ర పేర్కొంటుంది. ఇంతే కాకుండా మరికొన్ని ఉదాహరణలు ఇలా ఉన్నాయి. ప్రపంచ దేశాలను జయించాలనే దుస్సాహసంతో అలెగ్జాండర్ భారతదేశంపై దండయాత్ర చేశాడు. ఈ సమయంలో పురుషోత్తమ మహారాజు చేతికి ప్రేయసి రుక్సానా భారతీయ సంస్కృతి సాంప్రదాయ పద్ధతిలో రాఖీ కట్టి అలెగ్జాండర్ ను రక్షించుకోగలిగింది. దీంతో అలెగ్జాండర్ ను చంపాలనుకున్న పురుషోత్తమ్ మహారాజు రుక్సానా కట్టిన రక్షా కంకణం గుర్తుకు వచ్చి అతని ప్రాణాలతో వదిలిపెడతాడు. సంప్రదాయ బద్ధంగా రక్షాధారణ... శ్రావణ పౌర్ణమి నాడు అక్క చెల్లెలు అన్నదమ్ములకు సాంప్రదాయంగా రక్షలను రాఖీలను కట్టి స్వీట్లు తినిపించడం సోదరులు కానుకలు ఇవ్వడం అనేది అనాదిగా వస్తున్న ఆచారం. సాంప్రదాయ పద్ధతులను అనుసరించి రాఖీదారణ చేసేవారికి సోదరీమణులు నుదుట తిలకం దిద్ది మంగళహార తీస్తారు. అనంతరం రక్షను కట్టడంతో సోదరులు కట్నాన్ని సమర్పిస్తారు. నేను నీకు రక్షా..నువ్వు నాకు రక్షా... రక్షలను కడుతున్న సమయంలో నేను నీకు రక్షా.. నువ్వు నాకు రక్షా.. మనిద్దరం కలిసి దేశానికి రక్షా అనే నినాదాలను ఇస్తూ ఒకరికి ఒకరు రాఖీలు కడతారు. ఏది ఏమైనాప్పటికీ మనలోని వైషమ్యాలను దూరం చేస్తూ మానవీయ బంధాలను పది కాలాలపాటు పదిలంగా ఉంచేందుకు ఈ రక్షా బంధానం తోడ్పాటు అందిస్తుందని చెప్పవచ్చు ఇంటి ఆడపడుచు శక్తి స్వరూపిణి అని భావన. ఆ శక్తి నుంచి లభించే రక్షణ దేవతలందరి కాపుదలను అనుగ్రహిస్తుందనే దృష్టిలో ఈ పర్వాన్ని ఏర్పరిచారు. ఉత్తర భారతదేశంలో మధ్యయుగంలో మహమ్మదీయుల ప్రాభల్యం బాగా ఉండేది. మహమ్మదీయులు క్రూరమైన, నీచమైన ప్రవర్తన వల్ల వారు చేసే దురాగాతల వల్ల ప్రజలు తమ సర్వాసం కోల్పోయి తుదకు ప్రాణాలు పోగొట్టుకునేవారు. ముఖ్యంగా రాజపుత్ర స్త్రీలు తమ మానాన్ని ప్రాణాన్ని కోల్పోయే వాళ్ళు దీనితో కొంతమంది మహిళలు వీరాధివీరులను ధైర్యవంతులైన రాకుమారులను ఆశ్రయించి వారి చేతికి రక్షను కట్టేవారు. నాటి నుంచి రాకుమారులు వారిని తమ సోదరీమణులుగా భావించి వారి కష్ట కాలంలో రక్షణ చేకూర్చేవారు. ఆ విధంగా రాఖీ పండుగ ప్రాచుర్యంలోకి వచ్చింది. ఆ సాంప్రదాయం అలాగే కొనసాగుతూ ఉండేది.

## శ్రీ చైతన్య పాఠశాల వరలక్ష్మి వ్రత మహోత్సవం



**జగదేవపూర్: ఆగష్టు 08(ప్రజాజ్యోతి)** వరలక్ష్మీ వ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్య పాఠశాలలో ఆడపడుచులు ఎక్కువగా కొలిచే అమ్మవారిని స్మరించుకుంటూ సౌభాగ్యాన్ని సుఖశాంతులను కలగజేయాలని అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు మరియు చిన్నారులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయిని మరియు యాజమాన్యం బృందం పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. నరసింహ రెడ్డి మాట్లాడుతూ కలియుగంలో అమ్మవారిని ఇష్టంగా కొలిచే గౌరీమాతను అందరి ఆయురారోగ్యాలు అందరికీ ప్రసాదించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లలిత, ఉపాధ్యాయులు మంచేందర్ రెడ్డి, రాజేష్, మధు, రమేష్, భరత్, అరుణ,స్వాతి, సంధ్య, రెహానా, రేణుక సరిత, స్వర్ణలత, రజిత, నాగలక్ష్మి, జోత్స్నా, కళ్యాణి, ప్రెసిల్ల, భవాని, లావణ్య, సంతోషి, కవిత, ఉమా, పద్మ, రేఖ,ఆకాంక్ష, శ్వేత, మమత పాల్గొన్నారు.

## అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్



**రాయపోల్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి:** అన్న చెల్లెల ఆత్మీయ అనుబంధానికి రక్తసంబంధాలకు ప్రతీక రక్షా బంధన్ అని ఇందుప్రియాల్ అంగన్వాడీ టీచర్ మహమ్మద్ సుల్తాన అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ అంగన్వాడీ కేంద్రం-3 లో రాఖీ వేడుకలు నిర్వించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పండుగ అనగానే అన్న చెల్లెల మధ్య ఆత్మీయ అనురాగాలు, రక్త సంబంధాలకు ప్రతీకగా నిర్వంచుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో రాఖీ వేడుకలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల మధ్య కల్మషంలేని సోదరభావం నెలకొల్పబడుతుందన్నారు. సమాజంలో ఎన్నో అసాంఘిక కార్యకలాపాలకు, దుర్ఘటనలకు, చెడు వ్యసనలకు యువత అలవాటు పడుతూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలా యువత వారి జీవితాలను అంధకారం చేసుకోకూడదని బాల్య దశ నుండే విద్యార్థులకు వినయం, క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన చేయడం జరుగుతుదన్నారు.విద్యార్థుల నడవడిక పై తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలన్నారు.చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పెంటమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా వాడకంపై రైతులకు అవగాహన



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 08** వెల్దుర్తి మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి ఝాన్సీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా వాడకం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి మాజిద్ అలీ మాట్లాడుతూ ఈ పద్ధతిలో యూరియా ఎకరానికి 60కిలోలు వాడాలని సూచించారు. అది కూడా 3 దఫాలుగా వాడాలని, మొదటి సారి ఎకరానికి 20కిలోలు, రెండోసారి 20 రోజుల తర్వాత 20కిలోలు, మళ్ళీ మూడోసారి మరో 20రోజులకు 20కిలోలును ఒక్క ఎకరానికి వాడాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా ముఖ్యంగా మొక్కకు నత్రజని డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు, వివిధ విధానాల ద్వారా నష్టానికి గురయ్యే నత్రజని మొత్తాన్ని తగ్గిస్తుందని, పంట తీసుకునే విధానంతో నత్రజని లభ్యతను సమలేఖనం చేయడం ద్వారా, విభజించి వాడటం వలన మొక్క ఎక్కువ నత్రజనిని గ్రహించేలా చేస్తుంది. దీని వలన అధిక దిగుబడి మరియు మెరుగైన పోషక వినియోగం లభిస్తుంది. మరియు వరికు సోకే చీడపీడల నష్టం తగ్గిస్తుంది.అధికంగా యూరియా వాడకం వల్ల నేల నిస్సారంగా మారుతుంది.మొక్కకు కావలసిన పోషకాలు సమతౌల్యత దెబ్బతింటుంది. సూక్ష్మ పోషకాల లోపాలు అధికమవుతాయి. యూరియా వాడటం వల్ల మొక్కల్లో శాకీయోత్పత్తి పెరిగి చీడపీడలో ఉధృతి పెరుగుతుంది. మరియు భూగర్భ జలాలు నైట్రేట్, నత్రజనితో కాలుష్యమైతాయి. అందుకే యూరియాను విడతల వారిగా ఉపయోగించాలని రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి మాజిద్ అలీ వివరించారు. అధిక మోతాదులో యూరియా ను వాడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మాజిద్ అలీ, రైతులు సిద్ధిరాములు, తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక వ్యవసాయ సంఘంలో అర్థ వార్షిక మహాజన సభ




**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఆగస్టు 08** వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం సహకార సంఘంలో అర్ధవార్షిక మహాజన సభ నిర్వహించారు. ఇందులో భాగంగా పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం సభ్యుల సహకారంతో 20 ఏళ్లుగా చైర్మన్ గా కొనసాగుతున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.రైతులకు సంఘం నుండి 15 కోట్ల రుణాలు ఇచ్చి, తిరిగి పొందడం కూడా జరుగుతుందని, గోదాంల నిర్మాణానికి 20 శాతం సబ్సిడీ కుడా వచ్చిందన్నారు. కోల్డ్ స్టోరేజ్ కోసం రెండు కోట్లు మంజూరు కాగా కోటి రూపాయలు సబ్సిడీ ఉందని, ఈ కోల్డ్ స్టోరేజ్ నీ త్వరలో వెల్దుర్తి మండల కేంద్రంలో నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. శెట్టిపల్లి కలాన్ గ్రామంలో సంఘం తరపున నాబార్డ్ నిధులతో రైస్ మిల్లు నిర్మాణం చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ అశోక్, మేనేజర్ రవీందర్, వైస్ చైర్మన్ మురళి, సహకార సంఘం డైరెక్టర్లు మరియు సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించొద్దు, కలెక్టర్





**డిమాండ్కు అనుగుణంగా నిలువలు ఉన్నాయి,**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**హవేలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి )మెదక్ ,08 ఆగస్టు :** ఎరువులు కుత్రిమ కొరత సృష్టించద్దని డిమాండ్కు అనుగుణంగా నిలువలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ . రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.శుక్రవారం మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆగ్రో రైతు సేవా కేంద్రం ను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు డిమాండ్కు అనుగుణంగా ఉన్న నిలువలను పరిశీలించారు, స్టాక్ వివరాలను, ఆన్లైన్ తదితర వివరాలను డీలర్లు అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుత సీజన్కు అనుగు ణంగా జిల్లాలో తగినన్ని ఎరువులు విత్తనాలు ఉన్నాయని కొంతమంది కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, రైతులతో స్వయంగా మాట్లాడుతూ వారికి కావలసిన సమాచా రాన్ని అందించారు రైతులు జిల్లాలో ముందస్తుగా ఎరువులు విత్తనాలు యూరియా డిఏపి తదితర ఫర్టిలైజర్స్ లో వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉంచుకోవడం జరిగిందని తెలిపారు, కల్తీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన, ప్రభుత్వం సూచించిన ప్రకారం సంబంధిత వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది క్రమం తప్పకుండా సంబంధిత అధికారులతో కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు,ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కత్తి కార్తీక గౌడ్



**రాయపోల్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి** దౌల్తాబాద్ మండల కేంద్రం ఎస్.వి ఫంక్షన్ హాల్ లో మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామానికి చెందిన పంజాల లక్ష్మి – వెంకట్ గౌడ్ ల కుమారుడు బిక్షపతి గౌడ్ లహరి ల వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో కాసులాబాద్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాదగిరి, మాజీ సర్పంచ్ బిక్షపతి, సీనియర్ నాయకులు కుమార్, భూపతి, మహేందర్ గౌడ్, పరశురామ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఓటర్ నమోదు మ్యాపింగ్ ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్, హవేలి ఘన్ పూర్ ( ప్రజాజ్యోతి),08 ఆగస్టు :** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామం యూనిట్గా వార్డుల వారీగా ఓటర్ల జాబితా మ్యాపింగ్ తయారు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. అన్నారు. పంచాయతీల్లో ఓటరు జాబితా తయారీ మ్యాపింగ్ లో భాగంగా హవేలీ ఘన్పూర్ ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డులు వారీగా ఓటర్స్ మ్యాపింగ్ విధానాన్ని సంబంధిత జడ్పీ సీఈఓ ఎల్లయ్యతో కలిసి పరిశీలించి ఇతర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో గ్రామపంచాయతీ ఓటర్ నమోదు మ్యాపింగ్ ప్రక్రియ. ఎంపీడీవోల పర్యవేక్షణలో పంచాయతీ సెక్రెటరీ, కంప్యూటర్ ఆపరేటర్స్ తో పగడ్బందీగా కొనసాగు తుందని చెప్పారు. దీనిలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, బీఎలో వ్లు రూపొందించిన ఓటర్ల జాబితాను టీపోల్ యాప్లో నమోదు చేసేందుకు ప్రతి పంచాయతీకి ప్రత్యేకంగా ఒక లాగిన్ ఐడీ, పాస్వర్డ్నూ అందించారన్నారు.కొత్తగా ఏర్పడిన ఒక్కో పంచాయతీలో ఆరు వార్డులకు తగ్గకుండా ఓటర్లను విభజించాలని అందులోనూ ఒక కుటుంబం ఒక వార్డులోనే ఉండేలా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెట్టుబడుల వర్షం






'యంగ్ ఇండియా పాలసీ'తో యువతకు బంగారు భవిష్యత్తు.
రుద్రారంలో 562 కోట్లతో తోషిబా రెండు యూనిట్లు ప్రారంభం
మరో యూనిట్‌కు శంకుస్థాపన
పెట్టుబడులకు ఆధునిక ప్రపంచం హైదరాబాద్
ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
-కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సంకల్పం కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల వర్షం కురిపిస్తూ, పరిశ్రమల విస్తరణకు, యువత భవిష్యత్తు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రులు అన్నారు .శు క్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రుద్రారంలో కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై, 562 కోట్ల రూపాయలతో ఏర్పాటైన తోషిబా విద్యుత్ పరికరాల రెండు యూనిట్లను ప్రారంభించారు. అదేవిధంగా మరో యూనిట్‌కు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తున్నామని పరిశ్రమల అభివృద్ధితోపాటు ఉద్యోగావకాశాలు సృష్టించడం మా ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ కొత్త యూనిట్ల ద్వారా 400 మందికి పైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. పరిశ్రమల్లో తెలంగాణ దిశానిర్దేశం శ్రీధర్ బాబు వివరించగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఇండస్ట్రియల్ అవుట్‌పుట్ రూ.2.77 లక్షల కోట్లు కాగా, అందులో 48 శాతం తయారీ రంగం వాటానే అన్నారు. కేవలం తొమ్మిది నెలల్లోనే రాష్ట్రం నుంచి రూ.లక్ష కోట్ల జీఎస్‌డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా, ఇది జాతీయ సగటును మించి ఉందని వివరించారు. క్లీన్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 పునరుత్పత్తి శక్తి రంగంలో తెలంగాణను దేశానికి దిక్సూచిగా మార్చాలనే సంకల్పంతో క్లీన్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025ను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఈ రంగంలో రూ.29 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షించామని చెప్పారు. 2030 నాటికి న్యూ రిన్యూవబుల్ కెపాసిటీని 20 వేల మెగావాట్లకు పెంచే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జపాన్ పర్యటన ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన సందర్భంగా తోషిబా కంపెనీతో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం ఈ పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈ రోజు రూ.177 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈహెచ్‌వీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ చేసినట్లు చెప్పారు. రూ.65 కోట్లతో సీఆర్‌జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, రూ.105 కోట్లతో సర్జ్ అరెస్టర్ తయారీ కేంద్రాలను ప్రారంభించామని వివరించారు. యంగ్ ఇండియా పాలసీ యువతకు బలమైన పునాది యువతకు నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌ల ప్రోత్సాహం, ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానం అందించడంలో యంగ్ ఇండియా పాలసీ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. "పెట్టుబడులకు ఆధునిక ప్రపంచం హైదరాబాద్ టెక్నాలజీ అంటే తెలంగాణ, హైదరాబాద్" అని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం మంత్రి వివేక్ వెంకటస్వామి కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, పరిశ్రమల్లో కొత్త ఉద్యోగావకాశాల కల్పన ద్వారా కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడం తన సంకల్పమని చెప్పారు. తోషిబా యూనిట్లలో ఆధునిక సాంకేతిక పద్ధతులు వాడటం వల్ల కార్మికుల శ్రమ తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ యూనిట్లు స్థానిక పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతమిస్తాయని అభిప్రాయపడ్డారు. సంగారెడ్డి రైజింగ్ కారిడార్ సంగారెడ్డి జిల్లాలో రుద్రారం రైజింగ్ కారిడార్‌గా అభివృద్ధి చెందుతుందని, దీర్ఘకాలిక పెట్టుబడుల లక్ష్యంతో జపాన్ కంపెనీలు ముందుకొస్తున్నాయని మంత్రులు పేర్కొన్నారు. విద్యుత్ పరికరాల తయారీలో తోషిబా ముందంజలో ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఐటీ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, జపాన్ ఎంబసీ ఎకనామిక్ డెవలప్మెంట్ మంత్రి క్యోకో హొకుగో, తోషిబా కార్పొరేషన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ హిరోషి కానెటా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తోషిబా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నశంకరంపేట మండలంలో వరలక్ష్మీ వ్రతం




**చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి)** చిన్న శంకరం పేట మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాలలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఉదయం వేకువజామున నుండే మహిళలు తలంటు స్నానాలు చేసుకొని దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో మహిళలు కుంకుమార్చన, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ తో వరలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. దీంతోపాటు వరలక్ష్మి వ్రతం సందర్భంగా మార్కెట్లో పూలదరలు కొండెక్కి ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. కిలో పూలు 300, గ్రామాలలో 250 చొప్పున అధిక ధరలతో మహిళలు బెంబేలెత్తి తప్పనిసరి పరిస్థితుల్లో అమ్మవారికి పూలు కొనుక్కొని శు క్రవారం గ్రామాలలోని ఇంటింటా వరలక్ష్మి వ్రతం నోములు నోముకున్నారు. సత్యనారాయణ వ్రతాలు వంటివి చేసుకున్నారు. పసుపు కుంకుమ ఒకరికొకరు ఇచ్చారు. శ్రావణ శుక్రవారం మూడో వారం కావడంతో అమ్మవారి దయవల్ల గ్రామాలు సుఖ సంతోషాలతో ఉండాలని వ్రతాలతో జరుపుకున్నారు.

## ప్రతిభ స్కూల్ లో వరలక్ష్మి వ్రతం, రక్షాబంధన్ వేడుకలు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి, ఆగస్టు 8:**మండల కేంద్రంలోని జిన్నారం ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ లో శుక్రవారం వరలక్ష్మి వ్రతం, రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా మాత లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్పాలు, పండ్లతో అలంకరించిన పీఠంపై మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి శ్లోకాలు, మంత్రోచ్చారణల నడుమ ఆరాధన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ, "లక్ష్మీదేవి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి. సంపద, సౌభాగ్యం, శ్రేయస్సు ప్రసాదించే ఈ పూజ మన సంప్రదాయాల్లో ఒక ముఖ్యమైనది" అని ఆకాంక్షించారు. అదేరోజు రక్షాబంధన్ ఉత్సవాలను కూడా సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. విద్యార్థినులు సహ విద్యార్థుల చేతులకు రాఖీలు కట్టి సోదరభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "సంస్కృతి, సాంప్రదాయాలు మన దేశపు గొప్ప వారసత్వం. ఈ ఉత్సవాలు స్నేహం, అనుబంధం, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయి" అని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పాటలు, ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకలను నిర్వహించారు.

## ప్రభుత్వ ప్రైవేట్ ఐటిఐ అడ్మిషన్స్ కు దరఖాస్తులు చేసుకోవాలి



ఐటిఐ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసులు

**మెదక్, ఆగస్ట్ 8, (ప్రజాజ్యోతి)**ప్రభుత్వ ఐ.టి.ఐ ఏ .టీ.సీ ఎస్ మరియు ప్రైవేట్ ఐ.టి.ఐ లో ఆగస్టు 2025 సెషన్ కు వాక్ ఇన్ అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానించ బడుతున్నాయని మెదక్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ జి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల ప్రవేశాల దరఖాస్తు విధానాన్ని తెలియజేస్తూ ఆన్ లైన్. వెబ్ సైట్ హెచ్ టి టి పి ఎస్:.// ఐ టి ఐ తెలంగాణ జి ఓ వి ఐ ఎన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. అభ్యర్థుల అర్హతలను వివరిస్తూ పదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని వయసు 14 సంవత్సరాలు పూర్తయిన అభ్యర్థులు అర్హులన్నారు .ఎటువంటి గరిష్ఠ వయస్సు పరిమితి లేదు అని వెల్లడించారు. ఈనెల ఆరవ తేదీ నుండి వచ్చిన దరఖాస్తులను అదే రోజు వాక్ ఇన్ అప్లికేషన్ కోసం పరిగణించబడతాయన్నారు. ఒంటిగంట తర్వాత వచ్చిన దరఖాస్తులు తదుపరి రోజు అడ్మిట్ అడ్మిషన్ల కోసం పరిగణించబడతాయన్నారు. ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రైవేట్ ఐ.టి. ఐ అడ్మిషన్ పొందాలనుకునేవారు అడ్మిషన్ కు సంబంధించి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఆన్లైన్ ప్రింట్స్ తో హాజరు కావాలని ప్రభుత్వ ఐటిఐ మెదక్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలియజేశారు.

# జర్నలిస్టు కాలనీ లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

ప్రజాజ్యోతి వార్తపై సత్వర స్పందన
కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము
తహశీల్దార్ దేవదాస్

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి ఆగస్టు 8:** జర్నలిస్ట్ కాలనీ లో కాళి స్థలంపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన కబ్జాదారులపై రెవెన్యూ శాఖ గట్టి చర్యలు తీసుకుంది. ఈ భూమి లో కబ్జా జరుగుతోందని ప్రజాజ్యోతి దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన వార్తపై అధికారులు వెంటనే స్పందించారు. తక్షణమే జిన్నారం గిర్దవారి జయప్రకాష్ నారాయణ స్థలాన్ని పరిశీలించి, జరుగుతున్న అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. జర్నలిస్ట్ కాలనీకి కేటాయించిన ఈ భూమి ప్రభుత్వ ఆస్తిగా ఉండగా, కొంతమంది వ్యక్తులు అనుమతులు లేకుండా గోడలు కట్టి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు గుర్తించారు. ఈ విషయం పత్రికలో వెలువడిన వెంటనే, అధికారులు ల సహాయంతో నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా జిన్నారం తహసీల్దార్



దేవదాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వ భూములు ఎవరైనా అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి అక్రమాలు గుర్తించిన వెంటనే చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారంతో ప్రభుత్వ ఆస్తులను రక్షణ కు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# శ్రీ వేద పాఠశాలలో విద్యార్థులకు రాఖీ కట్టిన విద్యార్థినిలు

**సిర్గాపూర్, ఆగస్టు 08(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో శ్రీ వేద పాఠశాలలో శుక్రవారం నాడు ముందస్తుగా రాఖీపౌర్ణమి వేడుకలను విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు విద్యార్థినులు రాఖీలు కట్టి పండగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.అఖిల్ మాట్లాడుతూ... విద్యార్థినిలు తమ తోటి విద్యార్థులు రాఖీ కట్టి అన్నా చెల్లి అనుబంధాన్ని చాటుకున్నారు. అలాగే విద్యార్థులు విద్యార్థునిలకు మీకు అండగా నేనున్నా అనే ధర్యంగా ఉండలని, చదువులో ఒకరికి ఒకరు అన్నా చెల్లెలికి తోడుగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం,




విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# దేశానికి సిపాయి..గ్రామానికి సపాయి ఎంతో అవసరం

వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి.
పారిశుధ్య సేవలనేవి ఎంతో గొప్పవని కితాబు.
లక్ష్మీకాంతారావు ఆలోచనలు భేష్,,,,కోదండరెడ్డి.

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 08 :**దేశానికి రక్షణగా సిపాయిలు ఎంత అవసరమో..గ్రామానికి సపాయిల సేవలు కూడ అంతే అవసరమని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి అన్నారు.కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో శివ్వంపేటలో శు క్రవారం నిర్వహించిన "సపాయికి సలాం " కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా



పాల్గొన్నారు. ఈసందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ పారిశు ధ్యమనేది అతి గొప్ప సేవేనని, అర్ధరాత్రి లేచి వీదులన్నీ శుభ్రం చేసే సపాయి కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఆయన ప్రసంశించారు. సపాయిలకు ప్రభుత్వం నెల నెల జీతాలు ఇవ్వాలని ఆలోచనలు చేసిన గాని ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంత ఆలస్యమవుతుందని ఆయన వివరించారు.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డితో కలిసి సపాయి కార్మికుల సమస్యలను పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ద్రుష్టికి,తద్వారా సీఎం రేవంత్ రెడ్డి ద్రుష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం సపాయి కార్మికులను సన్మానించి,కొత్త బట్టలను అందజేశారు. లిలి సపాయి కార్మికులకు స్వేట్టర్లు అందిస్తా.. ఆవుల రాజిరెడ్డి.లి వచ్చే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రతి సపాయి కార్మికునికి తన స్వంతంగా స్వేట్టర్లు అందజేస్తానని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సపాయికి సలాం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సపాయిలను అందరూ ఆదరించి, ఆదుకోవాలని, సపాయిల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతామని ఆయన ధీమా ఇచ్చారు. సపాయిల సేవలను గుర్తిస్తూ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన లక్ష్మీకాంతారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్లు చింతల వెంకట్రాంరెడ్డి, రాజు, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త,మాజీ సర్పంచ్ ప్రవంతి నవీన్ గుప్త, ఏఓ లావణ్య, వారాల గణేష్, బిజిలిపురం సత్తయ్య, బిస్కుంది అంజయ్య, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, దావుద్, ప్రభు లింగం గౌడ్, ఒర్రె మల్లేష్, రాఘవరెడ్డి, మురళి,సతీష్, ఇసారపు రాజుగౌడ్, ఇసారపు శ్రీనివాస్ గౌడ్, రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్, సలహాదారులు మిరియాల చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో ప్రత్యేక పూజలు

లదేవి ఉపాసకులు, సహస్రాదిక చండీయాగ నిర్వాహకులు, సోమయాజుల రవీంద్ర శర్మ



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్టు 08** శ్రావణ శుక్రవారం మరియు శ్రీ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయం, వెంకటాపురం మరియు శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలోని శ్రీ సంతోషీమాత ఆలయం తూప్రాన్ లో ఆలయ వ్యవస్థాపకులు సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పరిసర గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు, ఒడి బియ్యం, శ్రీ సంతోషీమాత ఉద్యాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు సాయి శర్మ, రామకృష్ణ, శరత్, మహేందర్, విష్ణువర్ధన్, హర్షవర్ధన్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమత పాఠశాలలో ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు.







**కొండాపూర్ ప్రజా జ్యోతి** వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామ సమత పాఠశాలలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి విద్యార్థులు మాతృమూర్తుల సమక్షంలో సామూహికంగా అత్యంత వైభవంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా పెంటా రెడ్డి, ముఖ్యఅతిథిగా గాయత్రి హాజరై వ్రత వైభవాన్ని విద్యార్థులకు విద్యార్థిని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా దావల్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ వరలక్ష్మి వ్రతం సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సమత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. దావల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.